నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం 2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

Digital, tmedia.net.in

# టీ-మీడియా

సంపుటి : 8
సంచిక : 338
పేజీలు : 3
బుధవారం 15.07.2026

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## గడ్కరీతో రేవంత్ రెడ్డి భేటీ

- కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు



**టీ మీడియా, జులై 14,ఢిల్లీ బ్యూరో :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల మంజూరుపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టారు. కేవలం ఇరవై రోజుల వ్యవధిలోనే రెండోసారి రాజధాని వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయ రహదారుల మెరుగుదల, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన ఎజెండాగా ఈ పర్యటన సాగుతోంది.

### రీజనల్ రింగ్ రోడ్డుపై చర్చ

కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రేవంత్ రెడ్డి సమావేశమై కీలక విజ్ఞప్తులు చేశారు. ముఖ్యంగా రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనులకు త్వరితగతిన కేబినెట్ ఆమోదం తెలపాలని ఆయన కోరారు. దక్షిణ భాగం ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతులు మంజూరు చేయాలని విన్నవించారు. రాష్ట్రంలోని జాతీయ రహదారులను డ్రై పోర్టులతో అనుసంధానించే కొత్త మార్గాల ప్రతిపాదనలను గడ్కరీ ముందు ఉంచారు.



# 2028 నాటికి వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులు



- కొన్ని సమస్యలకు చర్చలే పరిష్కారం, అందుకేవచ్చా
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**టీ మీడియా, జులై 14,ఢిల్లీ బ్యూరో :** కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా తీసుకోకుంటే అవి వేగంగా జరగవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రామ్మోహన్? నాయుడుతో చర్చల అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో ఎయిర్?పోర్టులది కీలక పాత్ర అని చెప్పారు. 2028 జూన్ 2 నాటికి వరంగల్?, ఆదిలాబాద్? విమానాశ్రయాలు పూర్తి చేయాలనేదే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విమానాశ్రయాల ఏర్పాటు విషయంలో నాలుగు ప్రధాన అంశాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నామన్న సీఎం భూసేకరణ, అనుమతి, నిర్మాణం, ప్రారంభం దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. కాకతీయుల వారసత్వం ఉట్టిపడేలా వరంగల్? ఎయిర్‌పోర్టు నిర్మిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న కేంద్రానికి, మంత్రి రామ్మోహన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### చర్చలే సమస్యలకు పరిష్కారాలు

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలనేదే తన లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొన్ని సమస్యలకు చర్చలే పరిష్కారమని, వాటి కోసమే దిల్లీకి వచ్చినట్లు తెలిపారు. కేంద్రమంత్రులను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని, తన దిల్లీ పర్యటనపై వస్తున్న విమర్శలను పట్టించుకోబోనని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో తాము సఖ్యతనే కోరుకుంటున్నామన్నా ఆయన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మరోసారి దిల్లీ వస్తానని చెప్పారు. తెలంగాణ సమస్యలపై కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయనున్నట్లు పేర్కొన్నారు.

### అభివృద్ధికి ఎయిర్‌పోర్టులు కీలకం

వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు అనుమతులు కోరామన్న సీఎం దేశ ఆర్థిక వ్యవస్థలో 5 శాతం జీడీపీని తెలంగాణ అందిస్తోందని తెలిపారు. అభివృద్ధికి విమానాశ్రయాలు అత్యంత కీలకమని, వాటిని మొదటి ప్రాధాన్యతగా తీసుకుని, పూర్తి చేయాలనేది తన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రానికి మేలు చేసే పనులు ఎవరూ పాడు చేయవద్దని కోరారు.

### మూడు వారాల్లో వరంగల్ ఎయిర్?పోర్టు పనులు

వరంగల్ విమానాశ్రయంలో త్వరలో పనులు ప్రారంభిస్తామని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మూడు వారాల్లో పనులు మొదలుపెట్టాలని ఆదేశాలిచ్చినట్లు స్పష్టం చేశారు. 2028 జూన్ 2 నాటికి పనులను పూర్తి చేయాలని సీఎం రేవంత్? రెడ్డి కోరారని అన్నారు. తెలంగాణలో మరిన్ని విమానాశ్రయాలు రావాల్సిన అవసరం ఉందన్న ఆయన ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ భూముల వ్యవహారం తేలిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.త్వరగా భూసేకరణ పూర్తి చేసి ఆదిలాబాద్ ఎయిర్?పోర్టును పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు తమ శాఖ నుంచి పూర్తి మద్దతిస్తామన్నారు. శంషాబాద్ ఎయిర్?పోర్టుకు రద్దీ బాగా పెరుగుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా మరో వంద విమానాశ్రయాలు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ భూసేకరణకు రేవంత్ రెడ్డి చొరవ చూపారని ఆ ప్రాంత ప్రజలకు అద్భుతమైన విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని అన్నారు. కాకతీయ సంస్కృతి ఉట్టిపడేలా వరంగల్ విమానాశ్రయం నిర్మిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలాగే మిగతా రాష్ట్రాలు కూడా స్పందించాలన్న కేంద్రమంత్రి భూసేకరణ సమస్యలు పూర్తి చేసుకుని తమ వద్దకు రావాలని కోరారు.

### కేంద్రమంత్రులతో సీఎం చర్చలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలో రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. ముందుగా కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర ప్రాంత పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపేలా కృషి చేయాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ ప్రాంతానికి వెంటనే అనుమతులు ఇవ్వాలని, పర్యావరణశాఖ అనుమతులు ఇచ్చేలా చూడాలని వినతి పత్రాన్ని అందజేశారు.

# పాకిస్థాన్ నరమేధం

## ఆరుగురు పౌరులు మృతి



**టీ మీడియా, జులై 14,ఢిల్లీ బ్యూరో:** పాక్ ఆక్రమిత కశ్మీర్?లో పాకిస్థాన్? సైన్యం నరమేధం కొనసాగిస్తోంది. రావల్?కోట్? నగరంలోని న్యూ బస్ టెర్మినల్? సమీపంలో నిరసనకారులపై పాకిస్థాన్? భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు పౌరులు మరణించారు. బలోచ్? సాధునతి జిల్లాలో మరణించిన వారిలో జాహిద్? మొఘల్?, జాఫర్? మొఘల్?, అర్సలాన్ అక్బర్?, రావల్?కోట్?లోని మటియాల్? మీరా బస్? టెర్మినల్? వద్ద మరణించిన వారిలో వాజిద్? హయత్? ఉన్నట్లు గుర్తించారు. పాక్ సైన్యం తాజాగా చేసిన నరమేధంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. పాక్? ప్రభుత్వంపై ఇక్కడి ప్రజల్లో చాలా కాలంగా పెరుగుతున్న అసంతృప్తి ఈ ఘర్షణలకు దారితీసింది.

### వైట్‌హౌస్ ఎదురుగా నిరసనలు

ఈ రక్తపాతానికి ఒక రోజు ముందే, అమెరికాలో నివసిస్తున్న పాక్ ఆక్రమిత కశ్మీర్? కమ్యూనిటీ సభ్యులు శ్వేతసౌధం వెలుపల భారీ ప్రదర్శన నిర్వహించారు. తమ ప్రాంతంలోని మానవీయ సంక్షోభంపై అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. మహిళలు, పిల్లలు, కమ్యూనిటీ నాయకులతో సహా దాదాపు 100 మంది ఈ నిరసనలో పాల్గొన్నారు. పీఓకేలోని పా ఁ నివాస ప్రాంతాల నుంచి పాకిస్థాన్ సైనిక దళాలు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరాయుధులైన పౌరులపై ప్రాణాంతకమైన బలగాలను ప్రయోగించడాన్ని ఆపడానికి అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవాలని కోరారు. సుదీర్ఘకాలంగా ఇంటర్నెట్? నిలిపివేయడం వల్ల దాదాపు 40 లక్షల మంది ప్రజలు బాహ్య ప్రపంచానికి పూర్తిగా దూరమయ్యారని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు.

### భారత్ సాయం కోరిన పీఓకే ప్రజలు

ప్రజల ప్రాణాలను కాపాడడానికి, మానవీయ సహాయాన్ని అందించడానికి భారతదేశం జోక్యం చేసుకోవాలని పీఓకే ప్రజలు విజ్ఞప్తి చేశారు. బాధితులకు అవసరమైన సాయం అందేలా పూంఛ్?, దోడా సెక్టార్ల ద్వారా లైన్ ఆఫ్? కంట్రోల్? (ఎల్?ఓసీ)ని తెరవాలని వారు కోరారు.

### తీవ్ర ఆర్థిక ఇబ్బందులు

ఘర్షణల వల్ల పీఓకే ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ ప్రముఖ అంతర్జాతీయ పత్రికలో ప్రచురితమైన 2025 నాటి అధ్యయనం ప్రకారం, ఇక్కడి జనాభాలో దాదాపు 66 శాతం మంది జీవనం కోసం వ్యవసాయం, పశు పోషణపై ఆధారపడు తున్నారు. అయినప్పటికీ 57 శాతం కంటే ఎక్కువ కుటుంబాలు ఆహార భద్రత లేకుండా ఉన్నాయి. పాకిస్థాన్ జాతీయ సగటు (19.9 శాతం)తో పోలిస్తే, ఇక్కడ దాదాపు 29 శాతం మంది ప్రజలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. పర్వత ప్రాంతాల్లో పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. అక్కడ ఏకంగా 90 శాతం కుటుంబాలకు ఆహార భద్రత లేకుండా పోయింది. ఆరోగ్య సూచికలు కూడా ఆందోళనకరంగా ఉన్నాయి. పాకిస్థాన్ వాలంటరీ నేషనల్ రివ్యూ రిపోర్టు ప్రకారం, ఐదేళ్ల లోపు పిల్లలతో 39 శాతం మంది ఎదుగుదల లోపంతో బాధపడుతున్నారు. ప్రతి లక్ష ప్రసవాలకు 104 మంది తల్లులు మరణిస్తున్నారు.

### పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం

పీఓకేలో జరుగుతున్న హింసకాండపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘర్షణలన్నీ దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యవస్థీకృత దోపిడీ, పౌరుల ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతల ఫలితమేనని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. "స్థానిక ప్రజల న్యాయమైన సమస్యల పరిష్కరించడానికి బదులుగా, పాక్ ప్రభుత్వ నిస్సహాయులైన మహిళలు, పిల్లలపై పోలీసులతో దాడులు చేయిస్తోంది. ఆహారం, మందులతో సహా అవసరమైన వస్తువుల సరఫరాను నిలిపివేసింది. ఇంటర్నెట్? బ్లాకౌట్? విధించి, నిరాయుధులైన పౌరులపై ప్రాణాంతకమైన బలగాలను ప్రయోగించి ప్రాణాలో తీస్తోంది" అని రణధీర్ జైస్వాల్? అన్నారు. పౌరులపై జరుగుతున్న ఈ క్రూరమైన అణచివేతకు పాకిస్థాన్?ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని భారత్ డిమాండ్ చేసింది.

# మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కన్నుమూత

- కాపు ఉద్యమ నేతగా

గుర్తింపు



**టీ మీడియా, జులై 14, హైదరాబాద్ బ్యూరో** :మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్?లోని సింధూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ తుదిశ్వాస విడిచారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్లో సీనియర్ నేత ముద్రగడ సుదీర్ఘ కాలం పాటు వివిధ పార్టీల్లో పనిచేశారు. ఉమ్మడి ఏపీలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. కాపు రిజర్వేషన్ల ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు.

ముద్రగడ పద్మనాభం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలో 22 జనవరి 1953న జన్మించారు. ఆయన తండ్రి వీరరాఘవరావు 1962, 1967 ఎన్నికల్లో ప్రత్తిపాడు నుంచి స్వతంత్ర ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1977లో తండ్రి మరణంతో ముద్రగడ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతాపార్టీ తరఫున ప్రత్తిపాడు నుంచి తొలిసారి శాసనసభ్యుడిగా గెలుపొందారు. 1982లో తెలుగుదేశంలో చేరి 1983, 1985 ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. ఎన్టీఆర్? కేబినెట్?లో మంత్రిగా పని చేశారు.అనంతరం పార్టీతో విభేదించిన ముద్రగడ పద్మనాభం 1988లో మంత్రి పదవికి, టీడీపీకి రాజీనామా చేశారు. అనంతరం ప్రజారక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో పార్టీలు స్థాపించిన ఆయన 1989లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రత్తిపాడు నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. 1994 ఎన్నికల్లో పోటీ చేసి తొలిసారి ఓటమి చవిచూశారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా గెలుపొంది పార్లమెంట్?కు వెళ్లారు. 2004లో తెలుగుదేశం తరఫున కాకినాడ ఎంపీగా పోటీచేసి ఓటమి చెందారు. 2009లో హస్తం పార్టీలో చేరి ఆ ఏడాది పిఠాపురం నుంచి పోటీ చేసి పరాజయం చెందారు. ముద్రగడ పద్మనాభం సామాజిక అంశాలపై పలు సందర్భాల్లో దీక్షలు చేపట్టారు. 1988లో ఉత్తరకంచిలో కొందరు దళిత, బీసీ యువకుల అరెస్ట్?ను నిరసిస్తూ పోలీస్?స్టేషన్ ముందు ఆయన దీక్షకు దిగారు. అప్పటి ప్రభుత్వం స్పందించి ఆ యువకుల్ని విడుదల చేసింది. 1994లో కాపు రిజర్వేషన్ల సాధన కోసం కోనసీమలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబర్? 30ని జారీ చేసింది.కాపు రిజర్వేషన్ల డిమాండ్ తో 2016 జనవరిలో తునిలో ముద్రగడ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కాపు ఐక్య గర్జన సభ' హింసాత్మకంగా మారింది. రత్నాచల్ ఎక్స్?ప్రెస్ దహనం సహా పలు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆ తర్వాత తన నివాసంలో రిజర్వేషన్ల కోసం ఆయన దీక్షలు చేశారు. చాలాకాలం పాటు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపీలో చేరారు. ఎన్నికల ప్రచార సమయంలో పిఠాపురం నుంచి పోటీ చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ గెలిస్తే తన పేరు మార్చుకుంటానని ముద్రగడ సవాల్ చేశారు. ఎన్నికల్లో పవన్ కల్యాణ్ విజయం సాధించడంతో తాను చేసిన సవాల్?కు కట్టుబడి తన పేరు మార్చుకుంటున్నట్లు ముద్రగడ ప్రకటించారు.

### ముద్రగడ ఆత్మకు శాంతి చేకూరాలి

ముద్రగడ పద్మనాభం తుదిశ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు శాసనసభ్యుడిగా, మంత్రిగా, ఎంపీగా ముద్రగడ సేవలందించారని గుర్తుచేశారు. ముద్రగడ కుటుంబసభ్యులు, మద్దతుదారులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు.

# 20న క్యూర్ పరిధిలో... ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్లకు శ్రీకారం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష



**టీ మీడియా, జులై 14, హైదరాబాద్ బ్యూరో** : హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఎల్ఐజీ ఫ్లాట్ల పథకానికి ఈ నెల 20న శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇళ్లు నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇళ్ల పథకంపై హౌసింగ్ బోర్డు అధికారులతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు.

### మూడు రోజుల్లో ప్రకటిస్తాం

ఈ నెల 20న పథకం పేరు, లోగో, అర్హతలు, దరఖాస్తులు, అమలు విధానం, మార్గదర్శకాలను ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు. తొలి విడతలో క్యూర్ పరిధిలోని ప్రతీ నియోజకవర్గంలో 500 నుంచి వెయ్యి ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్థలాలు గుర్తించి హౌసింగ్ బోర్డు పొజిషన్‌లోకి తీసుకుందని పొంగులేటి తెలిపారు. ఫ్లాట్ల విస్తీర్ణం, డిజైన్, ఎక్కడ ఎన్ని నిర్మించాలనే విషయాలపై సీఎంతో చర్చించి మూడు రోజుల్లో ప్రకటిస్తామని మంత్రి ప్రకటించారు.ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మిస్తాం : గ్రామీణ ప్రాంతాలల్లో ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు అదే సంకల్పంతో క్యూర్ పరిధిలో మరో చరిత్రాత్మక అడుగు వేస్తోందని పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, హైదరాబాద్ నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడం వల్ల తమ జీవనోపాధి కోల్పోతామనే ఆందోళనతో చాలా మంది అక్కడ నివసించలేకపోయారని తెలిపారు. తమ ప్రభుత్వం పేదల జీవన వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే నియోజకవర్గాన్ని మంత్రి యూనిట్?గా కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మించి యాజమాన్య హక్కు కల్పించేలా ప్రణాళిక చేసినట్లు మంత్రి వివరించారు. సమావేశంలో హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి, ఎల్ఏవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు..

### ఇందిరమ్మ ఇళ్ల కోసం 7 ప్రాంతాలు

క్యూర్? పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇప్పటివరకు 7 ప్రాంతాలను ఖరారు చేయగా మిగిలిన ప్రాంతాలకు సంబంధించి భూమిని గుర్తించే పనిలో యంత్రాంగం చురుకుగా నిమగ్నమై ఉంది.

### ఎంపికైన స్థలాలు ఇవే

నాంపల్లిలోని కుల్సుంపురలో 4.3 ఎకరాల్లో ఎల్?ఐజీ, ఎంఐజీకి కలిపి 620 ఇళ్లతో టవర్?.మల్లేపల్లిలోని నిలోఫర్? ఆసుపత్రి పక్కనున్న పోలీసు క్వార్టర్స్?లో 4.20 ఎకరాల్లో 680 ఫ్లాట్లుకూకట్?పల్లిలో ఐదెకరాల హౌసింగ్? బోర్డు స్థలం గుర్తింపురెడ్?హిల్స్?లో రెండెకరాల్లో 270 ఫ్లాట్లుబహదూర్?పుర నియోజకవర్గంలోని ఫారూఖ్?నగర్?లో 4 ఎకరాల్లో 600 ఫ్లాట్లుమలక్?పేటలోని ఓల్డ్? క్వార్టర్స్? ఆర్?అండ్?బీ 9.11 ఎకరాల్లో 1400 ఫ్లాట్లుమలక్?పేటలోని ఓల్డ్? క్వార్టర్స్? అర్?అండ్?బీ కాలడేరా 4.7 ఎకరాల్లో 630 ఫ్లాట్లు

# లక్ష్యాల మేరకు ముందుకెళ్తే 15 శాతం వృద్ధిరేటు

-సీఎం చంద్రబాబు




**టీ మీడియా, జులై 14, అమరావతి బ్యూరో** : ప్రతి రంగంలో సమూల మార్పులే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల అధిపతులు, కార్యదర్శులతో సీఎం సమావేశమయ్యారు. పలు సమస్యల పరిష్కారంపై ఆయన దిశానిర్దేశం చేశారు. రెవెన్యూలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో దాదాపు 70 ఏళ్ల నాటి భూసమస్య తీర్చడమే అందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. వట్టిచెరుకూరులో ఎప్పుడో కట్టుకున్న ఇళ్లకు పట్టాలు ఇచ్చిన విషయం ప్రస్తావించారు. ప్రభుత్వ కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కొన్ని విభాగాల్లో స్థిరంగా, మరికొన్ని విభాగాల్లో అనూహ్య వృద్ధి ఉందని, లక్ష్యాల మేరకు ముందుకెళ్తే 15 శాతం వృద్ధిరేటు సాధ్యమవుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ కోసం రెవెన్యూ రిసిప్ట్ చాలా ముఖ్యమని, రాబోయే రోజుల్లో కేపీఐ ఇండికేటర్ల ద్వారా నెలవారీ ఆర్థిక నివేదిక తయారు చేయాలని సీఎం అధికారులకు సూచించారు.పెద్ద ఎత్తున అర్జీలు: కొన్ని ప్రభుత్వ శాఖల్లో పనితీరు మెరుగ్గా లేకపోవటంతో ప్రజల నుంచి పెద్ద ఎత్తున అర్జీలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ ద్వారా అర్జీలను వేగంగా పరిష్కరించి ప్రజలకు స్వాంతన కలిగించాలన్నారు. గత పాలకుల వల్ల రెవెన్యూ శాఖలో పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయని గుర్తు చేశారు.

### క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే

డేటా డ్రివెన్ గవర్నెన్స్ ఆధారంగా పాలనను మరింత సులభతరం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి సంతృప్తి స్థాయిని సాధించాల్సి ఉందని సీఎం తెలిపారు. పనిగట్టుకుని పెట్టే అర్జీలను కూడా గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. మెరుగ్గా పని చేస్తే లక్ష్యంగా నిర్దేశించుకున్న 15 శాతం వృద్ధి రేటు అసాధ్యం కాదని వెల్లడించారు. మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల క్షేత్ర పర్యటనపై షెడ్యూల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లాలంటే తనతో సహా ఎవరికీ ఆసక్తి ఉండదని, కానీ వెళ్తే మాత్రం చాలా సంతృప్తి ఉంటుందని చంద్రబాబు అన్నారు. వాస్తవాలు తెలుస్తాయని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్‌లో జీరో పెండింగ్ లక్ష్యంగా పని చేయాలని, ఎలక్ట్రిక్ వాహనాలను మరింత ప్రోత్సహించాలని ఆదేశించారు. ఎల్‌నినో కారణంగా వర్షపాతంలో 25 శాతం లోటు ఉందని చంద్రబాబు అన్నారు.



## సేవ చేయడమే మున్నూరు కాపు సంఘం కర్తవ్యం

- **జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్.**

**టీ మీడియా, జులై 14, పెద్దపల్లిజిల్లా ప్రతినిధి:**పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన మున్నూరు కాపు కుల బాంధవుడు, వైద లింగన్న కుమారుడు వైద లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. ఈ క్రమంలో స్థానిక సుభాష్ నగర్ మిత్రులు, కుల సోదరులు మరియు జిల్లా మున్నూరు కాపు సంఘం అందరూ కలిసికట్టుగా స్పందించి, వారి కుటుంబానికి రూ. 42,000ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుల బాంధవులకు సేవ చేయడమే తమ సంఘం యొక్క ముఖ్య కర్తవ్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వైద తిరుపతి మరియు పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుగిళ్ళ మల్లయ్య, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు అమీరిశెట్టి రామస్వామి, ఉనుకొండ శ్రీధర్, జిల్లా నాయకులు పూదరి శ్రీనివాస్, ఉప్పు రాజ్ కుమార్, అమ్మిరి శెట్టి పూర్ణచందర్, స్వామి వివేక్ పటేల్, కొమిరిశెట్టి కనకయ్య, గండు రంగయ్య, ఉనుకొండ వైకుంఠం, సొల్లూరి రాజిరెడ్డి, వెన్నం రవీందర్, ఉనుకొండ రాజు, ఉనుకొండ భూమయ్య, దేవానంది శ్రీనివాస్, ఉప్పు రమేష్, కల్వల శ్రీనివాస్, తూముల రాజేశం, తూముల ,రవితేజ పటేల్, గండు రామ్మూర్తి, సుభాష్ నగర్ మిత్రులు మరియు కుల బంధువులు పాల్గొన్నారు.

## తప్పుడు కుల ధ్రువీకరణతో సర్పంచ్ పదవి

- **ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు**

**టీ మీడియా, జూలై 14, టేక్మాల్ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో సర్పంచ్ పదవిని దక్కించుకున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై బంజారా సేవాలాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ చౌహన్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే..సదరు సర్పంచ్ జన్మనామం, వంశపారంపర్య వివరాల ప్రకారం ఆమె 'ఆరె రాంబాయి (బీసీ కులం)'కి చెందినవారని, అయితే ఆధార్ కార్డులో 'ఎరుకల రాంబాయి'గా మార్చుకుని అక్రమంగా ఎస్టీ సర్టిఫికెట్ పొంది సర్పంచ్ పదవిని దక్కించుకున్నారని సంఘం ప్రతినిధులు ఆరోపించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శిగా ఉన్న ఆమె భర్త, తన హోదాను అడ్డుపెట్టుకుని ఈ అక్రమాలకు సహకరించారని వారు అనుమానం వ్యక్తం చేశారు. నిజమైన ఎస్టీ అభ్యర్థులకు దక్కాల్సిన అవకాశాన్ని లాక్కున్న ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని బంజారా సేవాలాల్ సంఘం డిమాండ్ చేసింది. సర్పంచ్ సమర్పించిన విద్యా రికార్డులు, ఆధార్ మార్పులపై తక్షణమే దర్యాప్తు చేసి, ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.





## ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జులై 14 ,పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో నిర్వహించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని 40 మంది రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయంతో రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని అన్నారురైతుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.అనంతరం విద్యుత్ శాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరైన ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా వాటిని క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయాలని పనుల్లో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు రైతులకు నాణ్యమైన సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మండల అధ్యక్షులు యాపర్ల రాంరెడ్డి పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్ యుగేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగ హామీ మరచిన కేంద్ర బి జె పి ప్రభుత్వం

**టీ మీడియా, జులై 14 పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని హమాలి సంఘం కార్యాలయంలో జులై 14న చలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని జులై 15న హైదరాబాదులో ఇందిరాపార్క్ లో జరుగు మహా ధర్నాకు వందలాదిగా తరలి రావాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు సిపిఎం మాజీ ఎంపీటీసీ కార్యదర్శి జి బాలయ్య మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగ హామీని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని డీఎస్సీ జేఎల్ డిఎల్ గ్రూప్ 1 2 3 4 లతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊసన్న హమాలీ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు నాయకులు పెద్ద మన్యం మహేష్ పెద్ద నరసింహ చెన్నయ్య సురేష్ శివాజీ మహేందర్ అంజి తదితరులు పాల్గొన్నారు.



## వర్షపు నీరు సంరక్షణ పై అవగాహన కార్యక్రమం

**టీ మీడియా ,జులై 14, ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అమృత్ 3.0 – – జేఎస్ జేబి (జెల్ సంచియ్ జాన్ భగీదరి) క్యాచ్ ది రైన్ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ (రైన్ వాటర్ హార్వెస్టింగ్) పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జి. నాగమణి రాజేష్ మాట్లాడుతూ, ప్రతి ఇంటి యజమాని వర్షపు నీటిని వృథా కాకుండా ఇంకుడు గుంతలు, రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థల ద్వారా భూగర్భ జలాల్లోకి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# 3 ఏళ్ల ఫీజు వాపసు ఇచ్చేయండి'

**- ప్రైవేటు స్కూళ్లకు ప్రభుత్వ ఆదేశాలు**



**?టీ మీడియా, జులై 14,ఢిల్లీ బ్యూరో :** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్? మాన్? కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు గత నాలుగేళ్ల ఫీజు రికార్డులను పది రోజుల్లోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఏటా 5 శాతానికి పైగా ఫీజులు పెంచిన ప్రైవేట్ పాఠశాలలు, ఆ అదనపు మొత్తాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. ఇకపై ఫీజు రికార్డులకు సంబంధించిన సమాచారం విద్యాశాఖ పోర్టల్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఇకపై ప్రైవేట్ పాఠశాలలు వార్షిక ఫీజులను 5శాతానికి మించి పెంచకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం. ఒకవేళ ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత పాఠశాలలపై రూ. 50వేల నుంచి రూ. 1 లక్షవరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే, ఆ పాఠశాల గుర్తింపును కూడా రద్దు చేస్తామన్నారు. ఈ మేరకు కొత్త ఆర్డినెన్స్? జారీ చేశారు. అయితే, ఈ నిర్ణయం ద్వారా పంజాబ్‌లోని దాదాపు 32లక్షలకు పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రయోజనం పొందుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ఇదిలా ఉండగా, ఈ ఆర్డినెన్స్ అమలుతో, పంజాబ్‌లోని ప్రైవేట్ పాఠశాలలు వార్షిక ఫీజులను 5 శాతానికి మించి పెంచలేవని సీఎం భగవంత్? మాన్ తెలిపారు. ఒకవేళ ఏదైనా పాఠశాల దీనికంటే ఎక్కువగా ఫీజులను పెంచాలనుకుంటే, సంబంధిత అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి చెప్పారు. అలాగే, గత ప్రభుత్వాలు అనవసరమైన ఫీజులు విధించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలను అనుమతించాయని, దీనివల్ల విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు. అయితే, విద్యా సంస్థలు, వివిధ ఖాతాల ద్వారా ఫీజులు వసూలు చేసి, విద్య పేరుతో లాభాలు ఆర్జించకూడదని తెలిపారు. మరోవైపు, ఈ ఆర్డినెన్స్?కు ఆమోదం తెలిపిన గవర్నర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### నాణ్యమైన విద్య మా బాధ్యత

విద్య ఒక ఉన్నతమైన, పవిత్రమైన కర్తవ్యమని భగవంత్ మాన్? అన్నారు. ఇది ప్రజా సంక్షేమానికి ఒక సాధనమని, అంతేగాని లాభం కోసం ఉపయోగించే వాణిజ్య సంస్థ కాదని ఆయన తెలిపారు. పంజాబ్‌లోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడటమే తమ ప్రభుత్వ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. "పంజాబ్ వ్యాప్తంగా సుమారు 7,800 ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 32 లక్షలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఆ విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఈ ఆర్డినెన్స్‌ను ప్రత్యేకంగా రూపొందించడం జరిగింది. ఈ ఆర్డినెన్స్, ప్రైవేట్ విద్యాసంస్థల పనితీరులో పూర్తి పారదర్శకతను నిర్ధారించడమే కాకుండా, ఫీజుల ఏకపక్ష పెంపు నుంచి విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఉపశమనం కలిగించనుంది. మా ప్రభుత్వ చిత్తశుద్ధి ప్రయత్నాల వల్ల, విద్యా రంగంలో పంజాబ్ కేరళను అధిగమించింది" అని భగవంత్ మాన్ పేర్కొన్నారు.

# హెచ్ఎండీఏ సీఈకి రూ.100కోట్ల అక్రమాస్తులు



- **అరెస్ట్ చేసిన ఏసీబీ**

**టీ మీడియా, జులై 14, హైదరాబాద్ బ్యూరో :**ఆదాయానికి మించి ఆస్తుల కేసులో హెచ్ఎండీఏ సీఈ బచ్చు రవీందర్‌ను ఏసీబీ అధకారులు అరెస్టు చేశారు. బచ్చు రవీందర్ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. మైత్రివనంలో ఉన్న హెచ్ఎండీఏ కార్యాలయం, గచ్చిబౌలి సుమధుర టవర్స్‌లోని బచ్చు రవీందర్ నివాసంతో పాటు ఆయన బంధువులు, స్నేహితులు ఇళ్లల్లో ఏక కాలంలో 15 బృందాలు సోదాలు నిర్వహిస్తున్నాయి. ఏసీబీ డీఎస్పీ మాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం నుంచి తనిఖీలు చేపట్టారు.

### సుమారు రూ.100 కోట్ల ప్రాపర్టీ

హైదరాబాద్, నిజామాబాద్‌తో పాటు మరో 10 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. రవీందర్ ఇంట్లో భారీగా ఆస్తులు గుర్తించారు. స్థిర చరాస్తులు కలిసి రూ. 9.24 కోట్ల రూపాయల ఆస్తులు గుర్తించిన ఏసీబీ అధికారులు బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేశారు.

భూములు, విల్లాలు, భవనాలు : కొండగల్, కిష్టాపూర్, పసమల ప్రాంతాల్లో 5 ఓపెన్ ప్లాట్లు, నానక్‌రామ్‌గూడలో రూ. 2 కోట్లు విలువ చేసే 4 ఫ్లాట్లు, కొత్తూరు వద్ద 4 ఎకరాల వ్యవసాయ భూమి, మోకిలలో 1.33 కోట్ల విలువ చేసే విల్లా, కొండపూర్ మసీదు బండలో రూ. 3 కోట్ల విలువ చేసే 4 అంతస్తుల భవనం, ఇంట్లో రూ. 3.82 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ. 45.05 నగదు నిల్వ గుర్తింపు, కిలోన్నర బంగారం, 12.5 కిలోల వెండి, 17.24 లక్షల విలువ చేసే గృహోపకరణాలు, 9.32 లక్షల విలువ చేసే ఎలక్ట్రానిక్ వస్తువులు, 1.16 కోట్ల విలువ చేసే కార్లు ఉన్నట్లు గుర్తించారు.

### సోదాల అనంతరం అరెస్ట్

సోదాలు నిర్వహించిన అనంతరం రవీందర్ ఇల్లు, కార్యాలయంలో లభించిన నగదు, డాక్యుమెంట్లకు వీటికి లెక్కలు లేకపోవడంతో అక్రమాస్తులుగా ఏసీబీ అధికారులు గుర్తించారు. అక్రమాస్తుల కేసులో ఆయనను అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరచనున్నారు.

### అవినీతి అనకొండలకు ఏసీబీ చెక్

ఇటీవల కాలంలో ఏసీబీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇటీవల డీఎస్పీ భీంరెడ్డి, ఈఎన్సీ మోహన్ నాయక్, జలమండలి జీఎం అనంత లక్ష్మి కుమార్, ఆబ్కారీ ఎస్పీ మల్లారెడ్డి, ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి రావును ఏసీబీ అరెస్ట్ చేసింది. వీరి వ్యక్తిగత ఆస్తులు సుమారు రూ. 100 కోట్ల నుంచి రూ. 250 కోట్ల వరకు ఉన్నాయి. వీటిని ఏసీబీ సీజ్ చేసింది.

# కోర్టునే తప్పుదోవ పట్టిస్తారా?

- **ఇన్‌ఫ్లూయెన్సర్లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం**



**టీ మీడియా, జులై 14,ఢిల్లీ బ్యూరో :** దివ్యాంగులపై జోకులు వేసి, కోర్టు ఉత్తర్వులను సైతం ఉల్లంఘించిన హాస్య నటుడు సమయ్? రైనా, యూట్యూబర్లు రణవీర్ అల్హాబాదియా, ఆశీష్? చంచలానీలపై సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరంతా తమకు తాముగా 'యూత్ ఐకాన్లు'గా ప్రకటించుకున్నారని వ్యాఖ్యానించింది. సమయ్? రైనా, రణ్?వీర్ అల్హాబాదియాతోపాటు మరికొందరు కమెడియన్లు దివ్యాంగులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఎస్?ఎంఏ క్యూర్? ఫౌండేషన్? సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనితో గతంలో విచారణ చేసిన న్యాయస్థానం, దివ్యాంగులకు గౌరవ, మర్యాదలు ఇవ్వాలని, వారి విజయాల గురించి ఈ కమెడియన్స్? తమ షోలలో చెప్పాలని ఆదేశించింది. అంతేకాదు తమ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వచ్చిన నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది. తాజాగా చీఫ్? జస్టిస్? సూర్యకాంత్, జస్టిస్ జోయ్?మాల్య బాగ్చి, జస్టిస్? వి. మోహన్?లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీనిపై మరోసారి విచారణ చేపట్టింది. సమయ్ రైనా తన షోకి వికలాంగులను ఆహ్వానించకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

### ఇంతకీ ఏం జరిగింది?

"స్పైనల్ మస్కులర్? అట్రోఫీ (ఎస్?ఎంఏ) వ్యాధి చికిత్సకు అయ్యే అధిక ఖర్చుపై సమయ్ రైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అక్కడితో ఆగకుండా ఆ వైకల్యం ఉన్న ఒక వ్యక్తిని ఎగతాళి చేశాడు" అని క్యూర్? ఎస్?ఎంఏ ఇండియా ఫౌండేషన్? సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. 'ఇండియాస్? గాట్ లేటెంట్' హోస్ట్?గా ఉన్న సమయ్ రైనాతోపాటు ఇతర సోషల్ మీడియా ఇన్?ఫ్లూయెన్సర్లు విపున్ గోయల్?, బాల్?రాజ్ పరమ్?జీత్ సింగ్? ఘాయ్?, సోనాలీ థక్కర్, నిశాంత్? జగదీశ్? తన్వర్? దివ్యాంగులపై వేసిన అసభ్యకరమైన, అనుచితమైన జోకులు గురించి తెలిపింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సదరు సంస్థ తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్? అపరాజితా సింగ్, సమయ్ రైనా తను నిర్వహించిన షోలకు దివ్యాంగులనుకానీ, తమను కానీ ఆహ్వానించలేదని చెప్పారు. దీనితో సుప్రీంకోర్టు సదరు ఇన్?ఫ్లూయెన్సర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వికలాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కఠిన చట్టం అవసరమని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే దివ్యాంగులను, అరుదైన జన్యుపరమైన రుగ్మతలతో బాధపడేవారిని అవమానించేలా లేదా ఎగతాళి చేసేలా వ్యాఖ్యలు చేయడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని పేర్కొంది. ఇందుకోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అంతేకాదు భవిష్యత్తులో తమ ప్రవర్తన పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇన్?ఫ్లూయెన్సర్లను హెచ్చరిస్తూ, దివ్యాంగుల విజయగాథనలపై నెలకు రెండు కార్యక్రమాలు లేదా షోలు నిర్వహించాలని సమయ్ రైనాను, ఇతరులను ధర్మాసనం ఆదేశించింది. కానీ వారు అలా చేయకపోవడంతో తాజాగా సుప్రీంకోర్టు వారిపై ఆగ్రహం వ్యక్తం చూస్తూ, జరిమానా విధించింది.

## మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మృతి

**టీ మీడియా జులై 14 పెబ్బేరు:**పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కీ శే బోయ బలరాం నాయుడు నేడు తుదిశ్వాస విడిచిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంటనే వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు బోయ బలరాం నాయుడు పార్టీ అభివృద్ధికి ప్రజాసేవకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.





## ఇద్దరు పిల్లలను చంపి ఉరేసుకున్న తల్లి

**?టీ మీడియా, జులై 14, పల్నాడు:** ఏపీలోని పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. వినుకొండ మండలం విఠంరాజుపల్లిలో ఓ తల్లి తన ఇద్దరు పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆ తల్లి ఇంతటి దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది.

వివరాల్లోకి వెళ్తే.. విఠంరాజుపల్లికి చెందిన నక్కా భారతి(24)కు పాల వ్యాన్ డ్రైవర్ సునీల్ రెడ్డితో సుమారు ఏడేళ్ల క్రితం వివాహమైంది. వారికి తేజేష్ రెడ్డి (6), హేమనాథ నాగిరెడ్డి (4) ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సునీల్ రెడ్డి సోమవారం రాత్రి విధులకు వెళ్లిన తర్వాత భారతి తన ఇద్దరు కుమారులకు విషమిచ్చి చంపింది. అనంతం ఆమె కూడా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.తన భర్త చెడు వ్యసనాలకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై భార్యాభర్తలకు కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ క్రమంలోనే మనస్తాపంతో ఈ నిర్ణయం తీసుకుని ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. కాగా, విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



## త్వరలో స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లు

**?టీ మీడియా, జులై 14, హైదరాబాద్ బ్యూరో :**తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను ఆధునీకరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా ఇళ్లలో స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లు అమర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ కింద ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఇప్పటికే దీని కోసం 25 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులతో ప్రతిపాదనలు కేంద్రానికి పంపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఈ పక్రియ వేగంగా మొదలుకానుంది.




## కళాశాలల బంద్ విజయవంతం

**టీ మీడియా, జూలై 14, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎబివిపి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కళాశాలల బంద్ లో భాగంగా అన్ని కళాశాలలు ,విద్యార్థులు బంద్ కి సహకరించి బంద్ లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగ ఏబీవీపీపెద్దపల్లి జిల్లా కన్వినర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇ రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్ నాయకులు గణేష్, దినేష్, రిషిక్, రోహిత్, జస్వంత్, మారుతి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ మొదలు

**-పాత కాగితం కార్డులకు బదులుగా**




**టీ మీడియా, జులై 14, హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరలోనే మొదలుకానుంది. ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా మార్చడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పాత కాగితం కార్డులకు బదులుగా ఆధునిక పద్ధతిలో కొత్త పీవీసీ కార్డులను జారీ చేయనున్నారు. సాంకేతికతను జోడించడం ద్వారా రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలను నివారించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. పేద కుటుంబాలకు నాణ్యమైన సేవలు అందించడానికి ఈ మార్పు ఎంతో కీలకం కానుంది.

### ఢిల్లీలో గడ్కరీతో రేవంత్ రెడ్డి భేటీ

జిల్లాల్లో అందుబాటులోకి కొత్త కార్డులు

తొలి దశలో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఈ కొత్త కార్డుల పంపిణీ జరగనుంది. ఇప్పటికే కార్డులు సంబంధిత జిల్లా కార్యాలయాలకు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పంపిణీని వేగవంతం చేయనున్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ త్వరలోనే ఈ కార్డులు అందేలా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ప్రక్రియ దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉంది.

### స్మార్ట్ కార్డు ప్రత్యేకతలు, భద్రత

ఏటీఎం కార్డు తరహాలో రూపొందించిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులో ఎన్నో భద్రతా ఫీచర్లు ఉన్నాయి. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, ఆధార్ అనుసంధానం, అర్హతలకు సంబంధించిన సమాచారం ఈ కార్డులో నిక్షిప్తమై ఉంటుంది. ఇందులో ఉండే క్యూఆర్ కోడ్ ద్వారా లబ్ధిదారుల వివరాలను సులభంగా ధ్రువీకరించవచ్చు. కార్డు పోయినా లేదా పాడైపోయినా సులభంగా గుర్తించే అవకాశం ఉండటంతో లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుంది.

# జల ప్రతిజ్ఞ చేయించిన

- **మున్సిపల్ చైర్మన్ కమిషనర్**




**టీ మీడియా,14 జులై పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో మట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం జల సంరక్షణ ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కె జి బి వి) ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇంకుడు గుంతల వద్ద విద్యార్థినులతో జల ప్రతిజ్ఞ చేయించారు వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి మళ్లించడం వల్ల భూగర్భ జల మట్టాలు పెరుగుతాయని పేర్కొన్నారు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పాఠశాలలతో పాటు ఇళ్లలోనూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ గణేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ జల సంరక్షణపై విద్యార్థి దశ నుంచే అవగాహణ పెంచుకోవాలని తమ ఇళ్ల దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామాల్లో వివరించాలని అన్నారు పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జల సంరక్షణ చర్యలు మరింత ముమ్మరం చేస్తామని తమ విద్యాలయంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు విద్యార్థులకు నిరంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కమిషనర్ ఎస్ గణేష్ కౌన్సిలర్ శివ సాయి పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ పాఠశాల ఉపాధ్యాయ బృందం మున్సిపల్ సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధుల ద్వారా ఐమాక్స్ లైట్ల భూమి పూజ



**టీ మీడియా ,జులై 14 ,ఆత్మకూరు:**అనపర్తి జిల్లా అమరచింత మండలం కిష్టం పల్లి గ్రామంలో నర్వ మండలం జంగం రెడ్డి పల్లి గ్రామానికి పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ నిధుల ద్వారా కిష్టంపల్లి , జంగం రెడ్డిపల్లి గ్రామంలో హై మ్యాక్స్ లైట్ల కోసం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం భాగంలో హైమాక్స్ లైట్ల భూమి పూజ కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడు ఇట్టి సందర్భంలో మాట్లాడుతూ కిష్టం పల్లి గ్రామానికి గతంలో ఐదు లక్షల రూపాయల సిసి రోడ్లు ఇచ్చిమని,ఇప్పుడు ఐమాక్స్ లైట్లు అరుణమ్మ నిధుల ద్వారా ఇస్తున్నామని, భవిష్యత్తులో కూడా మండలంలోని అన్ని గ్రామాలకు అరుణమ్మ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పతంలో ముందుకు తీసుకెళ్తామని లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి ఉప సర్పంచ్ హరీష్, వార్డు సభ్యులు సాయిలు, అనేష్ గ్రామ పెద్దలు గ్రామ నాయకులు కావలి ఆంజనేయులు గణేష గ్రామ పెద్దలు ఆంజనేయులు మొదలగు వారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నులి పురుగుల దినోత్సవం



**టీ మీడియా, జులై 14 ,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే ) జె ఎస్ జె బి 3.0 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆరోగ్య శాఖ సిబ్బంది మాత్రల వినియోగ విధానం, వాటి ప్రయోజనాలు మరియు అవసరమైన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మున్సిపల్ సిబ్బంది వర్షపు నీటి పరిరక్షణ, పరిశుభ్రత, వ్యర్థాల వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యతపై వివరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ,పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం మరియు తాగునీటిని వినియోగించడం వంటి అలవాట్లను పెంపొందించాలని సూచించారు.రిశుభ్రత అలవాట్లను ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు సమాజానికి చేరవేయాలని కోరారు. అలాగే వర్షపు నీటిని సంరక్షించుకోవాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది వర్షపు నీటి సంరక్షిస్తామని, భూగర్భ జలాలను పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్య వైశ్య సంఘం కోశాధికారిగా బుస్స రమేష్



**టీ మీడియా, జులై 14, పెబ్బేరు:**వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన రమేష్ వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తాను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సమక్షంలో ప్రమాణస్వీకారం చేయ నున్నట్లు ఆయన తెలిపారు వనపర్తి దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా మండల కమిటీల ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని రమేష్ తెలిపారు జిల్లా కోశాధికారిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నజిల్లా ఆర్య వైశ్య సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బుస్స రమేష్ చెప్పారు

# సర్ గడువు పొడిగింపు

- **ఈనెల 24 వరకు ఇంటింటి సర్వే కార్యక్రమం**




**టీ మీడియా, జులై 14,ఢిల్లీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి భారత ఎన్నికల సంఘం గడువును పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సందీప్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జులై 24 వరకు కొనసాగించనున్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా జులై 24లోపు పూర్తి చేయాలని నిర్ణయించారు.

ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ

ఓటర్ల ముసాయిదా జాబితాను జులై 31న ప్రచురించనున్నారు. అదే రోజు నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ చేపట్టనున్నారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ జులై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు కొనసాగుతుంది. అనంతరం అక్టోబర్ 3న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. సవరించిన షెడ్యూల్‌ను అన్ని అధికారులకు తెలియజేయడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. రాజకీయ పార్టీలకు కూడా ఈ మార్పులను లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించింది.

99.98 శాతం ఫారాల పంపిణీ పూర్తి

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,16,27,694 మంది ఓటర్లు ఉన్నారు. వీరి వివరాల నమోదు, తప్పుల సవరణల కోసం అధికారులు పకడ్బందీగా ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ భారీ ప్రక్రియలో మొత్తం 46,397 మంది బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) పాల్గొన్నారు. ఇప్పటివరకు 4,16,20,565 గణన పత్రాలను ఓటర్ల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. అంటే, రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 99.98 శాతం గణన పత్రాల పంపిణీ విజయవంతంగా పూర్తయింది.ఫారాల పంపిణీ దాదాపుగా పూర్తయినప్పటికీ, ఓటర్ల నుంచి వాటిని తిరిగి సేకరించడంలో కొంత జాప్యం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా సుమారు 40.86 లక్షల గణన పత్రాలు తిరిగి అందాల్సి ఉందని సమాచారం. మరోవైపు జూలై 12 సాయంత్రం నాటికి 93.29 శాతం పత్రాల డిజిటలైజేషన్ పూర్తయింది. ఇంకా సుమారు 27.86 లక్షల ఫారాల డిజిటలైజేషన్ పెండింగ్‌లో ఉంది. గడువు ముగియనుండటంతో అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. బీఎల్వోలు, బీఎల్ఏలతో అత్యవసర సమావేశాలు నిర్వహించారు. గణన పత్రాల సేకరణ, డిజిటలైజేషన్‌ను వెంటనే పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా 88 లక్షల ఓట్లు గల్లంతు

- **ఆ రెండే ప్రధాన కారణాలు**



**?టీ మీడియా, జులై 14,హైదరాబాద్? :** ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్?) ప్రక్రియలో భాగంగా ఇప్పటికే బీఎల్?వోలు ఎన్యూమరేషన్? ఫారాలు పంపిణీ చేశారు. ప్రస్తుతం వాటిని డిజిటలైజేషన్? కూడా చేస్తున్నారు. అయితే తాజాగా రాష్ట్ర ఎన్నికల అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 88 లక్షల ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. ఆ ఓట్లలో సగం రాజధానివేనని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. బీఎల్?వోలు సరిగా ఫారాలను పంపిణీ చేయకపోవటం, చేసినా ఓటర్లు నింపకపోవటం వంటి కారణాలతో ఓట్లు గల్లంతు అవుతాయని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

**8 లక్షల నుంచి 12 లక్షల మేర ఓట్ల రద్దు**

హైదరాబాద్?, రంగారెడ్డి, మేడ్చల్?–మల్కాజిగిరి జిల్లాల్లోనే అధికంగా ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉంది. అయితే ఒక్కో జిల్లా నుంచి 8 లక్షల నుంచి 12 లక్షల మేర ఓట్లు రద్దవుతాయని తెలుస్తోంది. ఈ జిల్లాల్లో ఓటరు గుర్తింపు కార్డులు ఒకటికి మించి ఉన్నాయని తేలింది. ఈ సంఖ్య పెద్దయెత్తున ఉండటంతో ఓటరు జాబితాలో తేడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

వంద శాతం ఇచ్చేశామంటున్న బీఎల్?వోలు : రాజధానిలోని ఈ మూడు జిల్లాల్లో ఎన్యూమరేషన్? ఫామ్?లను వంద శాతం పంపిణీ చేశామని బీఎల్?వోలు, ఈఆర్వోలు అంటున్నారు. దీనికి సంబంధించి నివేదికలు కూడా సమర్పించారు. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఫారాలు పూర్తిగా పంపిణీ కాలేదని తెలుస్తోంది. ఇక పత్రాలు అందని వారి ఓటు రద్దయ్యే అవకాశం ఉంది. సోమవారానికి అధికారులు 15 శాతం ఎన్యూమరేషన్? ఫారాలను డిజిటలైజేషన్? చేశారు. అందులో సగటున 20 శాతం రద్దయ్యే ఓట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక డిజిటలైజేషన్? 100 శాతం పూర్తయితే రద్దయ్యే ఓట్లు 35 శాతానికి పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.నాలుగు నియోజకవర్గాల్లో తేడాలు : కంటోన్మెంట్? అసెంబ్లీ పరిధిలో సైతం ఎన్యూమరేషన్? ఫారాలు 40 శాతం ఓటర్లకు చేరలేదు. ప్రధానంగా సనత్?నగర్?, ముషీరాబాద్?, అంబర్?పేట నియోజకవర్గాల్లో పత్రాలు అందలేదు. దీంతో ఇవి తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ముషీరాబాద్? ఈఆర్?ఓ, ఏఈఆర్?ఓలపై జిల్లా ఎన్నికల అధికారి తాజాగా చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే మిగిలిన మూడు నియోజకవర్గాల అధికారులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

### నోటీసులకు సమాధానమివ్వాల్సిందే

ప్రస్తుతం డిజిటలైజేషన్? ప్రక్రియ కొనసాగుతోంది. అది పూర్తయ్యాక జులై 31 నాటికి ముసాయిదా ఓటరు జాబితా విడుదలవుతుంది. ఒకవేళ పేరు, ఇంటి పేరు, ఇతర వివరాలు సరిపోలకపోవటం వంటివి జరిగితే సంబంధిత ఓటరుకు ఆగస్టు 1 నుంచి నోటీసులు వెళ్తాయి. ప్రతి ఓటరు దానికి సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డును సమర్పిస్తే సరిపోతుందని జీహెచ్?ఎంసీ ఎన్నికల విభాగం అదనపు కమిషనర్ చంద్రకళ పేర్కొన్నారు.



## వార్డులలో తనిఖీ చేసిన
# మున్సిపల్ కమిషనర్

**టీ మీడియా, జులై 14 ,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎ. నరేష్ కుమార్ ఆకస్మికంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం పురోగతి మరియు తాగునీటి సరఫరాకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వార్డులో చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించి, చెత్తను ప్రతిరోజూ సకాలంలో సేకరించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఎస్ ఐ ఆర్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వార్డులో గుర్తించిన నీటి లీకేజీ సమస్యను సంబంధిత సిబ్బంది వెంటనే మరమ్మతులు చేపట్టి పూర్తిగా పరిష్కరించారు. అనంతరం కమిషనర్ మరమ్మతు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా పైప్‌లైన్లను నిరంతరం తనిఖీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో మున్సిపల్ ఇంజినీరింగ్, శానిటేషన్ విభాగాల సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు, నిరంతర తాగునీటి సరఫరా సమర్థవంతమైన పౌర సేవలను అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని కమిషనర్ తెలిపారు.



# లంచం తీసుకుంటూ దొరికిన పెద్దపల్లి ఏఈ.

- **సోదాల్లో రూ.32 లక్షలు సీజ్!**

**టీ మీడియా, జులై 14,పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం జరిపిన దాడిలో ఒక అవినీతి అధికారి లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కల్లేపల్లి సతీశ్ కుమార్, ఒక కాంట్రాక్టర్ నుండి రూ. 2 లక్షలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.పెద్దపల్లి పట్టణ పరిధిలోని తెనుగువాడ, కునారం రోడ్డులో చేపట్టిన హిందూ శ్మశాన వాటికల అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు రావాల్సిన రూ. 12.28 లక్షల తుది బిల్లు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. ఈ ఫైల్‌ను ప్రాసెస్ చేసి, నిధుల మంజూరు కోసం ఉన్నతాధికారులకు పంపించడానికి గానూ ఏఈ సతీశ్ కుమార్ రూ. 2 లక్షలు లంచంగా డిమాండ్ చేశాడు. లంచం ఇచ్చుకోలేని బాధిత కాంట్రాక్టర్ ఈ విషయమై కరీంనగర్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

రూ. 32 లక్షలకు పైగా అక్రమ నగదు స్వాధీనం

బాధితుడి ఫిర్యాదు మేరకు పక్కా స్కెచ్ వేసిన ఏసీబీ అధికారులు సతీశ్ కుమార్ నివాసంలో అతడు కాంట్రాక్టర్ నుండి లంచం సొమ్ము తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడి ఇల్లు, కార్యాలయంలో అధికారులు విస్తృత సోదాలు జరిపారు. ఈ తనిఖీల్లో ఏఈ ఇంట్లో లెక్కల్లో చూపని రూ. 32,31,900 అదనపు నగదు లభించడంతో ఏసీబీ అధికారులు సైతం ఆశ్చర్యపోయారు. లంచం డబ్బుతో పాటు ఈ అక్రమ నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు కల్లేపల్లి సతీశ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నామని, తదుపరి చట్టపరమైన విచారణ నిమిత్తం ఆయనను కరీంనగర్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా తమకు ఫిర్యాదు చేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

